




# కరపత్రం

SINCE 2014

ఆదివారం నవంబర్ 17 2024 | సంపుటి :0 | సంచిక : 39 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..



- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు.

## న్యాయం అడిగితే.. దాడులు చేస్తారా?:

### కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్: ఏబీవీపీ నాయకులపై పోలీసులు, బాసర ఐఐఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ఐఐఐటీ విద్యార్థిని స్వాతిప్రియ కుటుంబానికి న్యాయం చేయాలని అడిగితే విచక్షణ రహితంగా దాడి చేయిస్తారా? అని ప్రశ్నించారు. బాసర ఐఐఐటీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు.

"విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు. విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం హేయమైన చర్య. బాసర ఐఐఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. అరెస్టు చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

నాలుగు రోజుల క్రితం స్వాతిప్రియ అనే విద్యార్థిని బాసర ఐఐఐటీలో ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీనికి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇవాళ ఆందోళన చేపట్టారు.

## సైబర్ బాధితులకూ గోల్డెన్ అవరే




- నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదుతో డబ్బు భద్రం
- రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటివరకు రూ.100 కోట్ల రికవరీ
- కీలకంగా పనిచేస్తున్న ఐ4సీ

2 లో

ఏదైనా ప్రమాదం జరిగిన గంటలోపు వైద్యం అందించగలిగితే బాధితులను మరణం నుంచి తప్పించే అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకే ప్రమాదం జరిగిన తర్వాత నుంచి నమోదయ్యే మొదటి గంటని వైద్యులు 'గోల్డెన్ అవర్'గా పిలుస్తుంటారు. ఇప్పుడదే సూత్రాన్ని సైబర్ నేరాలకు వర్తింపజేస్తున్నారు. సైబర్ నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేయగలిగితే పోగొట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టగలిగే అవకాశాలు మెరుగవుతాయన్న ఉద్దేశంతోనే పోలీసులు 'గోల్డెన్ అవర్'కు ప్రాచుర్యం కల్పిస్తున్నారు.

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి(53) నుంచి రూ.1,22,26,205 కొల్లగొట్టారు. మోసం జరిగిందని తెలుసుకున్న బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన పోలీసులు బ్యాంకు లావాదేవీలు నిలిపివేయడం ద్వారా రూ.1,05,00,000 కాపాడగలిగారు. నేరస్థుడు అప్పటికే దాదాపు రూ.17 లక్షలను మళ్లించేశాడు.

మరో కేసులోనూ ఇలానే నేరగాళ్లు అధిక లాభాలు ఆశచూపించి ఒకేసారి రూ.11,55,000 కొల్లగొట్టారు. బాధితుడు వెంటనే ఫిర్యాదు చేయగా డబ్బంతా తిరిగి ఇప్పించారు.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

### అనేక కొర్రీలతో బోనస్‌కు డుమ్మా
### జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్



అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కొర్రీల పేరుతో డుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళు చెయ్యలేదని, వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెడ్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## లగచర్ల ఘటన..

### పోలీసుల అదుపులో మరో 8 మంది



వికారాబాద్: లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

## గులాబి గూటికి కాంగ్రెస్ నేతలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్




2 లో



2 లో

## పది దాటినా చీకటి..చీకటి

ఢిల్లీలో తీవ్రమవుతున్న కాలుష్యం

## మహారాష్ట్ర ఎన్నికలు.. రాహుల్ గాంధీ బ్యాగ్‌లు తనిఖీ చేసిన ఈసీ



2 లో

# మహారాష్ట్ర ఎన్నికలు..

## రాహుల్ గాంధీ బ్యాగ్‌లు తనిఖీ చేసిన ఈసీ

మొదటిపేజీ తరువాయి

ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర కొనసాగుతోంది. తాజాగా అమరావతిలో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బ్యాగులను ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అవ్వగానే అధికారులు చెక్ చేశారు. ఆయన వెంట తెచ్చుకున్న బ్యాగులతో పాటు హెలికాప్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ సమయంలో రాహుల్ తన పార్టీ నేతలతో మాట్లాడుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

మహారాష్ట్ర లో ఈ 'ఎన్నికల తనిఖీలు' తాజాగా రాజకీయ దుమారానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఇటీవల మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే బ్యాగులను ఎన్నికల అధికారులు పలుమార్లు తనిఖీ చేయడం చర్చనీయాంశమైంది. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్నారంటూ ఎన్నికల అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత పలువురు ప్రతిపక్ష నేతలు కూడా ఇదే విధమైన అసహనాన్ని వ్యక్తం చేశారు.

అయితే, ఎన్నికల వేళ ఇది సాధారణ ప్రక్రియే అంటూ ఈసీ స్పష్టతనిచ్చింది. అంతేకాదు.. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, దేవేంద్ర ఫడణవీస్, కేంద్రమంత్రి అమిత్ షా తదితర ఎన్డీయే నేతల బ్యాగులనూ అధికారులు తనిఖీ చేశారు. తన హెలికాప్టర్‌ను ఈసీ బృందం పరిశీలిస్తున్న దృశ్యాలను స్వయంగా అమిత్ షాతన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.పక్షపాత రహిత, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థను భాజపా విశ్వసిస్తోందని రాసుకొచ్చారు. కాగా.. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను ఈసీ అధికారులు తనిఖీ చేసిన సంగతి తెలిసిందే.

288 శాసనసభ నియోజకవర్గాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలను వెల్లడించనున్నారు.

# సైబర్ బాధితులకూ గోల్డెన్ అవరే

మొదటిపేజీ తరువాయి

సైబర్ నేరాలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు రాష్ట్రంలో దాదాపు రూ.1,500 కోట్లు కొట్టేశారు. అంటే సగటున నెలకు రూ.150 కోట్లు కొల్లగొడుతున్నారన్నమాట. ఉన్నత విద్యావంతులు, ఉన్నతాధికారులు, చివరకు పోలీసులూ సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. ఒకతరహా నేరంపై అవగాహన పెరిగేసరికి మరో తరహాలో దాడి చేస్తున్నారు. అందుకే పోలీసులు.. సైబర్ నేరాల ఉచ్చులో చిక్కకుండా ఉండేలా ఒకవైపు ప్రచారం చేస్తూనే... ఒకవేళ నేరగాళ్ల బారిన పడితే సత్వరమే స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆలస్యమవుతున్న కొద్దీ తాను కొల్లగొట్టిన డబ్బును మళ్లించే అవకాశాలు నేరస్థుడికి పెరిగిపోతుంటాయి. నేరం జరిగాక కనీసం గంటలోపు ఫిర్యాదు చేయగలిగితే నిలిపివేసి, తిరిగి బాధితుడికి చెల్లించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ఈ ఏడాది మనరాష్ట్రంలో దాదాపు రూ.100 కోట్ల వరకు ఇలా తిరిగి రప్పించగలిగారు.

ఎలా చేయాలి... ఏం జరుగుతుంది!

సైబర్ నేరాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం 'ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)'ను ప్రారంభించింది. ఇందులో దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థలను భాగస్వాములను చేసింది. బాధితులు ఫిర్యాదు చేసేందుకు దేశవ్యాప్తంగా పనిచేసేలా 1930తో ఒక టోల్‌ఫ్రీ నంబరును కేటాయించింది. ఈ నంబరుకు ఫోన్ వచ్చిన వెంటనే కాల్‌సెంటర్‌లోని ఉద్యోగులు... బాధితుడి వివరాలు అంటే బ్యాంకు ఖాతా నంబరు, మోసం చేసేందుకు నేరస్థుడు వాడిన ఫోన్ నంబరు, మోసం జరిగిన తీరుపై సమాచారం తీసుకుంటారు. సాధారణంగా కేటుగాళ్లు బ్యాంకు ఖాతా నుంచి కొల్లగొట్టిన డబ్బును మరో బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. సొంత ఖాతాలో జమచేస్తే చిరునామా తెలిసిపోతుందన్న ఉద్దేశంతో బినామీ ఖాతాలను ఉపయోగిస్తారు. నిరక్షరాస్యులు, నిరుద్యోగులకు డబ్బుల ఆశ చూపించి వారి ఖాతాలను వాడుకుంటారు. మళ్లీ వాటి నుంచి మరికొన్ని ఖాతాల్లోకి మళ్లించి, ఏటీఎంల ద్వారా డ్రా చేసుకుంటారు. లేదంటే క్రిప్టో కరెన్సీగా మార్చి విదేశాలకు పంపుతుంటారు. ఇటీవల ఒక వ్యక్తినుంచి రూ.2 కోట్లు కొల్లగొట్టిన నిందితులు గంట వ్యవధిలోనే ఆ మొత్తాన్ని దాదాపు 200 ఖాతాల్లోకి మళ్లించారు. వీటిలో కొన్ని ఖాతాలు కేరళలో ఉంటే మరికొన్ని కశ్మీర్‌లో ఉన్నాయి. ఆలస్యం అవుతున్న కొద్దీ ఈ ఖాతాలసంఖ్య పెరుగుతుంటుంది.అయితే 1930కి ఫిర్యాదు రాగానే పోలీసులు తొలుత బాధితుడి ఖాతా ఉన్న బ్యాంకునకు సమాచారం ఇస్తారు. ఆ ఖాతా నుంచి నగదు బదిలీని ఆపమంటారు. ఒకవేళ అప్పటికే బదిలీ జరిగి ఉంటే ఆ డబ్బు ఏ ఖాతాలో పడిందో తెలుసుకొని ఆ బ్యాంకును కూడా అప్రమత్తం చేస్తారు. ఇలా ఎన్ని ఖాతాల్లో పడి ఉండే అన్ని ఖాతాల బ్యాంకులకు సమాచారమిస్తారు. అప్పటి వరకు డబ్బు ఖాతాలోనే ఉంటేనే తిరిగి రప్పించడానికి అవకాశం ఉంటుంది.

## ఇక ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరు: ప్రధాని మోదీ

**ఉగ్రవాదులు ఇప్పుడు తమ సొంత గడ్డ పైనే భయంభయంగా బతుకుతున్నారని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఇక వారు మనల్ని భయపెట్టలేరని అన్నారు.**




ఇంటర్నెట్ డెస్క్: గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయని ప్రధాని మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు. శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదం, తదితర అంశాలను ప్రస్తావించారు.

సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోదీ వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. "ఆ సమయంలో భారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారు. కానీ కాలం మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు వారి సొంతగడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని మోదీ అన్నారు.

ఈసందర్భంగా విపక్షాల పై మోదీ విమర్శల వర్షం కురిపించారు. "ఇప్పుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ, ఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశమిచ్చారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాలసీలను తీసుకొచ్చాయి. ఆ పరిస్థితిని మేం పోగొట్టాం. ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాం. మా విధానాలతో ప్రజలను ఆశావహ దృక్పథం వైపు నడిపిస్తున్నాం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ప్రజల కోసం ఎక్కువగా ఖర్చు చేయాలి. ప్రజల కోసం ఎక్కువగా పొదుపు చేయాలనేదే మా విధానం" అని మోదీ వివరించారు.

ఇక ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరు: ప్రధాని మోదీ

ఉగ్రవాదులు ఇప్పుడు తమ సొంత గడ్డ పైనే భయంభయంగా బతుకుతున్నారని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఇక వారు మనల్ని భయపెట్టలేరని అన్నారు.

ఇంటర్నెట్ డెస్క్: గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయని ప్రధాని మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు. శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదం, తదితర అంశాలను ప్రస్తావించారు.

సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోదీ వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. "ఆ సమయంలో భారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారు. కానీ కాలం మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు వారి సొంతగడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని మోదీ అన్నారు.

ఈసందర్భంగా విపక్షాల పై మోదీ విమర్శల వర్షం కురిపించారు. "ఇప్పుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ, ఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశమిచ్చారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాలసీలను తీసుకొచ్చాయి. ఆ పరిస్థితిని మేం పోగొట్టాం. ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాం. మా విధానాలతో ప్రజలను ఆశావహ దృక్పథం వైపు నడిపిస్తున్నాం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ప్రజల కోసం ఎక్కువగా ఖర్చు చేయాలి. ప్రజల కోసం ఎక్కువగా పొదుపు చేయాలనేదే మా విధానం" అని

## దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ప్రారంభం

**దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను దిల్లీలో ప్రారంభించారు.**



దిల్లీ: దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ను రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్ దిల్లీలో ప్రారంభించారు. దిల్లీలోని సరోజిని నగర్ లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే అని..దీని కోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు.

అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని..ఇకపై డ్రైవర్లుగానూ తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

నిరసన తెలిపిన మహిళా ఉద్యోగులు

కాగా దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను ప్రారంభించడం మంచిదే అయినా.. ప్రస్తుతం రవాణా రంగంలో పని చేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి..కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని..అయినా ఒక్కోసారి సమయానికి పని ప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాశ్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు


### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చతికిలబడిపోతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అధినాయకత్వం మీద గుర్రుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమేనని భావిస్తున్న హస్తం నాయకులు.. కారెక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేత మాల్యాద్రి నాయుడు, ఇతర నాయకులు గులాబీ గూటికి చేరారు. వీరందరికి తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గజ్వా ఎ హింద్ కాదు భగ్వా ఎ హింద్

కరుణాకర్ మల్లిగారి,
కరపత్రంప్రతినిధి.






హిందువుల కొరకు దేశంలో సనాతన్ బోర్డ్ ఏర్పాటు చేయాలనడంతో పాటు మూడు ముఖ్యమైన డిమాండ్లతో నిన్న తేదీ: 16 నవంబర్ 2024 రోజున కర్తార్ నగర్,యమునా నది ఒడ్డున దేశం నలు మూలల నుండి వచ్చిన సాధువులు, సంతులు,మఠాధిపతులు, పీఠాధిపతులతో పాటు లక్షలాది హిందువులు పాల్గొన్న విరాట్ సనాతన ధర్మ సంసద్ సభ జరిగింది.ఈ సమావేశ నిర్వాహకులు మధుర దర్మాచార్యులు, కథావాచకులు, సనాతన్ న్యాస్ ఫౌండేషన్ అధ్యక్షులు పూజ్య శ్రీ దేవకీ నందన్ ఠాకూర్ మొత్తం కార్యక్రమం పర్యవేక్షించారు.సభ ప్రారంభానికి ముందు దార్మాచార్యులు,సాధు సంతులతో పాటు లక్షలాది హిందువులు యాత్రగా వచ్చి సభాస్థలికి చేరుకున్నారు.ముఖ్యమైన దర్మాచార్యుల సమక్షంలో హనుమాన్ చాలీసా పఠనంతో ప్రారంభించిన ధర్మ సంసద్ సమావేశంలో శాంత మూర్తులైన సాధువులు ధర్మాచార్యులు ఉగ్ర రూపంలో కనిపించారు.శతాబ్దాలుగా సహనంతో ఉన్న హిందువుల పరీక్షా కాలం ముగిసింది. ఈ హిందూ వ్యతిరేక కుట్రలు, హిందువులపై దాడులు ఇంత కాలం సహించాం ఇకపై సహించం అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.ఈ దేశం పై దురాక్రమణ చేసిన ముస్లింలు హిందువులను చంపారు, హిందూ స్త్రీల మాన ప్రాణాలను హరించారు. హిందూ మందిరాలపై దాడులు చేసి కూల్చివేశారు, హిందూ శాస్త్రాలను గ్రంథాలను,వాంఙ్మయాన్ని,సాహిత్యాన్ని తగులబెట్టారు. లెక్కలేనంత హింస చేసారు. భారతీయ సంస్కృతిని నాశనం చేయాలని చూశారు.ఈ దేశాన్ని ముక్కలు చేసారు. అయినా సనాతన హిందువులు సహనం తో ఉన్నారు.ఇకపై సహించం.ఈ కుట్రలు ఇకపై సాగనివ్వమని సభ ఏకాగ్రీవంగా తీర్మానం చేసింది.ముస్లింల వక్ఫ్ బోర్డు రద్దు చేయమని కోరడం లేదు.హిందువుల కొరకు సనాతన్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.హిందువులను మతం మార్చకుండా మత మార్పిడి వ్యతిరేక బిల్లు పాస్ చేయమని బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతున్నాం.హిందూ అమ్మాయిలు హిందువులను మాత్రమే వివాహం చేసుకునేలా చట్టం చెయ్యమని డిమాండ్ చేస్తున్నాం.మధురలో శ్రీకృష్ణ జన్మ భూమిలో మందిర నిర్మాణం చెయ్యాలని కోరుతున్నాం.ఇది అనాదిగా భారత దేశం. ఇస్లాం పుట్టక ముందు నుండి ఇది హిందూ దేశం. హిమాలయత్ సమారభ్య యావదిందు సరోవరం. తత్ దేవ నిర్మితం దేశం హిందూస్తానం ప్రచక్షతే... అని ఎప్పుడో చరిత్రకు అందని కాలం నుండి ఈ దేశం సనాతన హిందూ దేశం.ఈ దేశాన్ని ఇస్లామీకరణ చేసే వరకు ముస్లింలది అసంపూర్ణ ఎజెండా అని మతోన్మాద జిహాదీలు నిర్భయంగా చాటుతున్నారు.హిందూ దేశాన్ని ముస్లిం దేశంగా మార్చే కార్యక్రమమే గజ్వా ఎ హింద్. అదే మా లక్ష్యమని ముస్లిం మతోన్మాదులు అనడం ఇకపై చెల్లదు.ఇది హిందూ దేశం. ఎప్పటికీ హిందూ దేశమే.భగవాధ్వజం.. అంటే కాషాయ ధ్వజం అదే విజయ ధ్వజం ఎప్పటికీ రెపరెప లాడుతూనే ఉంటుంది.ఇది "భగవా ఎ హింద్" అంటే భగవాధ్వజం ఎగిరే హిందూ దేశం.ఈ లక్ష్య సాధనలో భగవాధ్వజం కొరకు ఎంతటి త్యాగానికైనా, పోరాటానికైనా సనాతన హిందూ సమాజం సిద్ధంగా ఉందని సనాతన ధర్మ సంసద్ ప్రకటించింది.ప్రభుత్వం వెంటనే సనాతన్ బోర్డ్ ఏర్పాటు చేస్తూ చట్టం చేయాలని లక్షలాది హిందువులు హాజరైన విరాట్ సనాతన ధర్మ సంసద్ తీర్మానం కోరింది.

– ది ఆర్గనైజర్ సౌజన్యంతో

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

# ఎవరికి ప్రాణ వాయువు? ఎవరికి విష వాయువు?

ప్రత్యేక వ్యాసం

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్.







మహారాష్ట్ర, Jarkand రాష్ట్రాల్లో 4 రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల తంతు పూర్తి అయ్యి ఫలితాలు రాబోతున్నాయి. ఈ ఫలితాల కొరకు దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నది. ఈ ఫలితాలు కాంగ్రెస్, బిజెపి లకు వాయువు లాంటివి.

ఈ ఫలితాలు ప్రాణవాయువా? విషవాయువా? అని ఈ రెండు పార్టీలు ఊపిరి బిగపట్టి చూస్తున్నాయి. కుటుంబ పార్టీలు తమ అస్తిత్వం కొరకు పనిచేస్తుంటే, ప్రజలు తమ అస్తిత్వం కొరకు ఆలోచిస్తున్నారని ప్రముఖ రచయిత,కాలమిస్ట్,సీనియర్ జర్నలిస్టు శ్రీ గణేష్ వసంత్ తోర్సేకర్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. Jarkand లో బాంగ్లాదేశ్ ముస్లిం వలసదారుల నుండి ఎదురవుతున్న సవాళ్లు, కష్టాలు ప్రధాన ఎజెండాగా మారింది.

ముస్లింల గంప గుత్త ఓట్ల కోసం సెక్యులర్ పార్టీల ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాలతో జనం విసిగిపోయారు. బంగ్లాదేశ్ ముస్లిం చొరబాటుదారుల ఆగడాలు పట్టించుకోని సోరేన్ ప్రభుత్వ ఉదాసీనతను ఝార?ండ్ ప్రజలు,ముఖ్యంగా హిందువులు వ్యతిరేకిస్తున్నారు. Jarkand ఎన్నికలు హిందూ ముస్లిం ధ్రువీకరణ వైపు మళ్ళాయని తోర్సేకర్ అన్నారు.

ఓట్ల కొరకు ప్రభుత్వాలు ఇచ్చే తాయిలాలు ప్రజలు తిరస్కరిస్తున్నారని, తమ ఉనికికే ప్రమాదంగా మారిన ఇస్లాం మత కుట్రల నుండి తమను తాము కాపాడుకోవడమే ముఖ్యమని,తమ ధర్మాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని అన్ని కులాల హిందువులు నిర్ణయించుకున్నారని అన్నారు. ఇక మహారాష్ట్రలో కూడా ప్రజలు ఓటర్లు ఇదే అంశం పై పోలరైజ్ అయ్యారని తోర్సేకర్ అన్నారు. మహారాష్ట్రలో రెండు కూటముల మధ్య పోటీ నెలకొన్నది. బిజెపి నాయకత్వంలోని మహాయుతి కూటమిలో షిండే నాయకత్వంలోని శివసేన, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ ఉన్నాయి. ఇక ఎవరి నాయకత్వమో తెలియకుండా,తేలకుండా ఉద్ధవ్ థాకరే శివసేన,కాంగ్రెస్ శరద్ పవార్ ఎన్సీపీ కలిసి మహా వికాస్ అఘాడి కూటమిగా బరిలో ఉన్నాయి. వీరితో పాటు రాందాస్ హఠావలె రిపబ్లికన్ పార్టీ, ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ వంచిత్ బహుజన అఘాడి,రాజ్ థాకరే మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన తో పాటు చిన్నా చితక పార్టీలు తమ తమ అస్తిత్వం కొరకు పనిచేస్తున్నాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కూటమి మహారాష్ట్రలో వెనకబడింది. ాని ఇప్పుడు అసెంబ్లీలో పాగా వేయడానికి బిజెపి కూటమి కసితో పనిచేస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచిన ఎం.వి.ఎ కూటమి అసెంబ్లీ లో ఆధిక్యం వస్తుందో రాదో అన్న సంశయంలో ఉందని తోర్సేకర్ అన్నారు. బటేంగే తో కటేంగేబటేంగే తో కటేంగే అని యోగీ ఇచ్చిన పిలుపు మహారాష్ట్రలో మంత్రంలా పనిచేస్తున్నదని తోర్సెకర్ అన్నారు. ఇదే పిలుపును మోడీ తన శైలిలో బటేంగేతో బాట్నేవాలే రాజ్ కరేంగే అని అన్నారని, పిలుపులు సామాన్య జనాన్ని కూడా అప్రమత్తం చేశాయని తోర్సేకర్ అన్నారు. మోడీ సభలకు, యోగీ అమిత్ షా సభలకు లేదా రాహుల్ గాంధీ సభలకు వస్తున్న జనాలను చూసి ఎన్నికల గాలిని అంచనా వేస్తే పొరపాటు అవుతుందన్నారు. మహారాష్ట్రలో సామాన్య జనం ఏమనుకుంటున్నారో తెలుసుకోవడం ప్రధానమన్నారు. ామాన్యులు కూడళ్లలో,టీ కొట్లలో, ఇతర చోట్ల కలిసి బలమైన నిర్ణయంతో ఎన్నికల్లో ఓటు వేయబోతున్నారని గమణించానని తోర్సేకర్ అన్నారు. మహారాష్ట్రలో మరాఠీ రిజర్వేషన్ల ఆందోళనతో పాలక మహాయుతి కూటమిని ఓడించాలని అనుకున్న కాంగ్రెస్ కూటమి హిందూ జాగృతి చూసి ఇప్పుడు అయోమయ పరిస్థితికి చేరుకున్నదని అన్నారు. బాంగ్లాదేశ్ పరిణామాలు, అక్కడి హిందువులపై అరాచకాలు,కెనడా లో హిందూ దేవాలయాలపై దాడులు,భారత్ లో జిహాదీల ఆగడాలు,వక్ఫ్ బూతం ఇప్పుడు సామాన్య హిందువులను సంఘటితం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఉచితాలకంటే తమ భద్రత స్వాభిమానం ధార్మిక స్వేచ్ఛ ముఖ్యమని సామాన్యులు సైతం దృఢంగా నిర్ణయించుకున్నారని తోర్సెకర్ తన విశ్లేషణను పంచుకున్నారు. రాహుల్ గాంధీ, ముస్లింలే బిజెపిని గెలిపిస్తారు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ లు మూకుమ్మడి ముస్లింల ఓట్ల కొరకు మాత్రమే పనిచేస్తూ హిందువుల మనోభావాలను కించపరుస్తున్నారని హిందువులు స్థిర నిర్ణయానికి వచ్చారు. ఈ ఎన్నికల్లో ముస్లింలు తమ మత ఎజెండాను బహిరంగంగా ప్రకటిస్తున్నారు. 939లో జిన్నా లాహోర్ లో ప్రకటించిన ఇస్లామిక్ ఎజెండా ను మళ్ళీ ఇప్పుడు ముస్లింలు ప్రారంభించారు. ˘మ విభజన ఎజెండాను, తమ మత ఆధిపత్య ఎజెండాను ముస్లింలు రాజకీయ నాయకులకు నిర్దేశించారు. కాశ్మీర్ 370 ఆర్టికల్ పునరుద్ధరణతో పాటు,వక్ఫ్ బోర్డు పరిపాలనకు వెయ్యి కోట్లు కేటాయించాలని .పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లును వీగిపోయేలా చూసే పార్టీలకు ముస్లింలు ఓట్లు వేయాలని,ఇలా 19 డిమాండ్లతో మహారాష్ట్ర ఎన్నికలను శాసించాలనుకుంటున్నారని సామాన్య హిందువులు చర్చించుకుంటున్నారని తోర్సేకర్ అన్నారు. ఇదికాక ముస్లింలు బిజెపి కి ఓటువేయకూడదని, బిజెపి కి ఓటు వేసే వాళ్ళు ముస్లింలే కాదని ముస్లిం నాయకులు అంటున్నారని, ఈ హెచ్చరికలు హిందువుల్లో ఐక్యతను పెంచుతున్నాయని తోర్సేకర్ అన్నారు. మోడీ దాడితో ఖంగుతిన్న ఉద్ధవ్ శివసేన,కాంగ్రెస్ మోడీ తన ఎన్నికల సభలో ఉద్ధవ్ శివసేన,కాంగ్రెస్ లపై సూటిగా బాణం వేసారు. రాహుల్ గాంధీ చేత బాలసాహెబ్ థాక్రే ను హిందూ హృదయ సామ్రాట్ అని అనిపించగలవా? అంటూ ఉద్ధవ్ థాక్రేకు మోడీ సవాల్ విసిరారు. వీర సావర్కర్ పై అవాకులు చవాకులు పేలిన రాహుల్ గాంధీని ఆలింగనం చేసుకుంటూ తిరుగుతున్న ఉద్ధవ్ ను మోడీ సూటిగా ప్రశ్నించారు. ఈ స్టేట్ మెంట్ తో మహారాష్ట్ర ఎన్నికల ముఖ చిత్రం ఒక కుదుపుకు గరయ్యింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగించుకుని మోడీ 4 రోజుల విదేశీ పర్యటనకు బయలుదేరారు. మహారాష్ట్ర విజయం పట్ల బిజెపి కూటమిలో ఆత్మ విశ్వాసం కనిపిస్తున్నదని తోర్సేకర్ అన్నారు. ఇక రాహుల్ గాంధీ ప్రచారంలో ఉత్సాహం,ఊపు కనిపించడం లేదని అన్నారు. మొత్తం మహారాష్ట్రను ప్రభావితం చేయగల ఏకైక నాయకుడు ఏ ఒక్కరూ లేరని తోర్సేకర్ అన్నారు. శరద్ పవార్ అయినా దేవేంద్ర ఫడ్నవీస్ అయినా, ఏకనాథ్ షిండే అయినా,ఉద్ధవ్ థాక్రే అయినా, కాంగ్రెస్ నాయకులెవరైనా ఏదో ఒక ప్రాంతంలో ప్రభావం చూపించగలరే తప్ప, మొత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేసే స్థితిలో లేరని అన్నారు.

6 ఉప ప్రాంతాలుగా ఉనికిని చాటుకునే మహారాష్ట్రలో పై నాయకులు ఎవ్వరూ మొత్తం రాష్ట్రాన్ని శాసించే స్థితిలో లేరని అన్నారు. మోడీ తో పాటు యోగీ మాత్రమే అన్ని ప్రాంతాల్లో ప్రభావం చూపగలగడం మహాయుతికి ప్లస్ పాయింట్ అవుతుందని తోర్సేకర్ తెలిపారు. మహారాష్ట్ర విజయమైనా ఓటమి అయినా కాంగ్రెస్ బిజెపి లపై ప్రభావం చూపుతుందని తెలియజేసారు. ఒకవేళ బిజెపికి అనుకున్న ఫలితాలు రాకపోతే ఇకపై కేంద్రంలో కష్టాలు ఎదురవుతాయని అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ ఈ రెండు రాష్ట్రాల్లో ఓటమి పాలైతే, దాని ప్రభావం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ,కర్ణాటక,హిమాచల్ ప్రదేశ్ లో తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ కేంద్ర పార్టీలో కూడా అసమ్మతి స్వరాలు మొదలవుతాయని అన్నారు. అంతేకాక హిందూ ఐక్యత వల్ల కాంగ్రెస్ కు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని నాయకులు భావించే అవకాశముందన్నారు. రాహుల్ గాంధీ వల్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న ముస్లిం పక్షపాత ధోరణితో ఇకపై తమకు హిందువుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశముందని, కాబట్టి కాంగ్రెస్ లో హిందూ నాయకులు నిరసన స్వరాలు పెంచే పరిస్థితి వస్తుందన్నారు. రాహుల్ గాంధీ కి పరిపక్వ రాజకీయ పరిజ్ఞానం లేదని, భారతీయ సంస్కృతి పట్ల తగిన అవగాహన లేదని సామాన్య హిందువులు భావిస్తున్నారని అన్నారు. ప్రపంచం మత ధ్రువీకరణ వైపుకు మళ్ళిన ఈ స్థితిలో తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవాలంటే సెక్యులర్ వైఖరిని పక్కనపెట్టి హిందూ అనుకూల వైఖరిని బహిరంగంగా వ్యక్తపరచక తప్పదని కాంగ్రెస్ లోని హిందూ నాయకుల్లో అంతర్మధనం ప్రారంభమయ్యింది అని తోర్సేకర్ వివరించారు. ఆర్థిక విషయాలను దాటి మత ధ్రువీకరణ వైపు పయనిస్తున్న ప్రపంచంతో పాటు భారత ప్రజలు కూడా అదే దిశలో పయాణించక తప్పదని, ఈ ధోరణి ఇప్పుడు మహారాష్ట్రలో ప్రబలంగా, సైలెంట్ గా కనిపిస్తున్నది అన్నారు. ఎన్నికల విశ్లేషకులకు కూడా అందని ఈ ధోరణి మహారాష్ట్రతో పాటు ఝార?ండ్ లో బిజెపికి కలిసి వస్తుందని అన్నారు. ఈ నెల 23 ఎన్నికల ఫలితాలు భవిష్యత్ భారత రాజకీయాలకు దిక్సూచి అవుతాయని శ్రీ తోర్సేకర్ గారు తన సుదీర్ఘ ఇంటర్ వ్యూ లో ఈ విషయాలు చెప్పారు.?

# 27న భగత్ సింగ్ మేనల్లుడు కుత్బుల్లాపూర్ పర్యటనను విజయవంతం చెయ్యండి.

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్.**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 16 కరపత్రం**

భగత్ సింగ్ మేనల్లుడు ఈ నెల 27న కుత్బుల్లాపూర్ మండల్ పరిధిలోని జగద్గిరిగుట్ట,గాజులరామారం లో పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం భగత్ సింగ్ అభిమానులు పార్టీలకు అతీతంగా హాజరు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భగత్ సింగ్ పేరు వింటేనే యువకుల రక్తం ఊరకలు ఎక్కేదని, కాని నేడు ప్రపంచికరణ,సినిమాలో హీరో అంటే నలుగురిని తన్ని,ఒక అందమైన అమ్మాయి కోసం ఎదురుతిరిగి పెండ్లి చేసుకూనే వాడిని హీరో గా పరిచయం చేస్తూ ప్రజలకు అసలు హీరో లను పరిచయం చేస్తలేదని ఆరోపించారు. అందువల్ల నేడు విద్యార్థులకు,యువకులకు భగత్ సింగ్ చరిత్ర దూరం అయిందని కావున భగత్ సింగ్ చరిత్ర నేటి తరానికి తెలియజేయాలన్నారు, కావున అసలైన హీరో భగత్ సింగ్ అని చెప్పడానికి అఖిల భారత యువజన,విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వ,పాటల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే నేడు భగత్ సింగ్ పుట్టిన కుటుంబంలో పుట్టి ఆయన వారసత్వాన్ని, లక్ష్యాలను ప్రజలకు తెలియచేస్తున్న వారి మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ మన ప్రాంతానికి వస్తున్నారని అన్నారు. కావున అందరూ పాల్గొని జయప్రదం చెయ్యాల్సిందిగా కోరారు. భగత్ సింగ్ బ్రిటిష్ వారికి క్షమాభిక్ష అడిగితే క్షమాభిక్ష రద్దు చేసే అవకాశం ఉన్నపటికి తన ఉద్దేశ్యం భారత దేశానికి స్వాతంత్రం కావాలి కానీ భగత్ సింగ్ ప్రాణాలు కాపాడుకోవడానికి కాదని ఆనాడు ముందుకెళ్లిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. అప్పుడు క్షమాభిక్ష అడగకుండా ఉరి తాడును ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్- సామ్రాజ్యవాదం నశించాలి అని నినాదాలిస్తూ మరణాన్ని దైర్యంగా ఆహ్వానించారని అలాంటి వారి చరిత్ర తెలుసుకొని ప్రజలు దేశ భక్తి స్పూర్తిని పొందాలన్నారు. దైర్యం తెచ్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఉందని అలాగే ప్రతి ఒక్క సంస్థ ఇలాంటి చరిత్రను ప్రచారం చెయ్యాలని, వాటిని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించగా యువజన నాయకులు బాబు,రాంరెడ్డి,సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శి దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్,నర్సయ్య,రాములు,శ్రీనివాస్,సహాదేవ్ రెడ్డి,యువజన నాయకులు యాగంటి,సిపిఐ నాయకులు ఇమామ్,జానకిరామ్,నర్సింహా,సోమయ్యా తదితరులు పాల్గొన్నారు.......




# కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు ఆర్ కె కు సవాల్...

**- దమ్ముంటే బోర్డ్ కు రావాల్సిన సర్వీస్ చార్జీలు తీసుకు రా..కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్యామ్ సన్ రాజు**

**కరపత్రం కంటోన్మెంట్**

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణకు దమ్ము ధైర్యం ఉంటే, బోర్డుకు కావలసిన సర్వీస్ చార్జీలలో కనీసం 100 కోట్ల అయినా తీసుకురావాలని, రెండో వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి శాంసన్ రాజు అన్నారు. ఇందులో భాగంగా శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 303 కోట్ల రూపాయలు కేటాయించినందుకు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని శాంసన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శాంసన్ రాజు మాట్లాడుతూ... కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 3 సంవత్సరాలు నామినేటెడ్ సభ్యుడిగా ఉండి, నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశావని నిలదీశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను విమర్శిస్తే నీ బట్టలిప్పేస్తామని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కంటోన్మెంట్ లో బిజెపి జెండా ఎగరవేస్తామని అనడం మీ అతివినయం,అహంకార ధోరణి కి నిదర్శనమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ,బండి సంజయ్ వచ్చి మాటలు చెప్పారు కానీ ఏమీ చేయలేని స్థితి లో ఉన్నారని,మీరు ఛాంబర్ లో సమావేశాలు పెట్టుకోవడం కాదు రామకృష్ణ,మీడియా ముందు అబక్,దూబక్ తేల్చుకుందాం అని తీవ్ర స్థాయిలో ఆర్ కె పై ఆగ్రహం వ్యక్తం చేశారు శ్యామ్ సన్ రాజు..కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్,మహిళలు,మైనారిటీ నేతలు పాల్గొన్నారు.




# కాసిపేట గని 2 కార్మికుడు శ్రీనివాస ప్రసాద్ మనవరాలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న

**- ఆలర్ డ్రైవర్ కార్మికులు**

**కరపత్రం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 16**

మంచిర్యాల జిల్లా కాసిపేట గని 2 కార్మికుడు శ్రీనివాస ప్రసాద్,, మనవరాలు సత్య అమ్మరీత,మొదటి పుట్టినరోజు రోజు,వేడుకలు,వెను శ్రీ కన్వెన్షన్ ఏ/సి ఫంక్షన్ హాల్,అందుగుల పేటమందమర్రి,లో ఘనంగా నిర్వహించారు. ఈ కారిక్రమం లో కాసిపేట గని 2 అలర్ డ్రైవర్ లు శుభకార్యం లో పాల్గొని చిన్నారి ఆశీర్వాదించారు. భోజనపల్లి.సాయి ప్రియ,రంజిత్ కుమార్,దంపతుల ముద్దుల కూతురు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో తాతయ్య అమ్మమ్మ నారాయణి, తాతయ్య:శ్రీనివాస ప్రసాద్, కాసిపేట గని 2 హాలర్ డ్రైవర్ కార్మికులు, ముత్యాల రమేష్ గౌడ్,పొప్పాల మల్లేష్,డి స్వామి,బిక్షపతి,లక్ష్మీనారాయణ,సత్యనారాయణ,రాజేశం,తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తోనే దళితులకు సమన్యాయం

**- మంచిర్యాల జిల్లా ధర్మసమాజ్ పార్టీ నందిపాటి రాజు**

**కరపత్రం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 16**

మంచిర్యాల జిల్లా ధర్మ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి నందిపాటిరాజు మందమర్రి మండల కేంద్రంలో మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఏకపక్షంగా కొన్ని కులాలు చేదిక్కించుకుంటున్నాయని జనాభా లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి వచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా,సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో,తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి,అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే చేస్తానని ఇప్పటికే ఇచ్చిన,నోటిఫికేషన్లకు,ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని తెలిపారు. ఇప్పటికే డీఎస్సీ నియామకాల్లో గ్రూప్ వన్ నోటిఫికేషన్ లలో,నిరుద్యోగులకు,తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ చట్టం చేసేంతవరకు కొత్త నోటిఫికేషన్లు ప్రభుత్వం ఇవ్వకూడదు అన్నారు. దళిత కులాలలో మధ్య అసమానతలు తొలగాలంటే,ఎస్సీ వర్గీకరణ,పక్కాగా అమలు జరగాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్లు అన్ని వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి అన్నారు. ఇప్పటికీ,యూనివర్శిటీ,మెట్లు ఎక్కని,ప్రభుత్వ ఉద్యోగం,అంటే తెలియని దళిత ఎస్సీ కులాలు దాదాపు 45 పైగా ఉన్నాయని,వర్గీకరణ ద్వారానే దళితులందరికీ సమన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం,ఆలస్యం చేయకుండా,చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ,చట్టం చేసి దళితులందరికీ సమాన అవకాశాలు అందేలా చూడాలని,నందిపాటి రాజు,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధనుష్‌పై నయన విమర్శలు



లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.

# ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..? కావ్యా థాపర్



టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

# నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి... శ్రీలీల



పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలివేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.

# సాహిబా ప్రేమలో మునిగితేలుతున్న విజయ్



అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరియే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.

# యానిమల్‌ను బీట్ చేయనున్న పుష్ప-2



మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.

# ఐఫా కాంట్రవర్సీ.. తేజా సజ్జ క్లారిటీ



'ఐఫా' అవార్డుల హోస్టింగ్‌లో రానా దగ్గుబాటి - తేజా సజ్జ చేసిన పలు వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీనిపై తేజ క్లారిటీ ఇచ్చారు. అదొక జాతీయస్థాయి వేడుక అని చెప్పారు. అవకాశం వస్తే మరోసారి తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తానని అన్నారు."ఐఫా' అవార్డులకు సినీ పరిశ్రమలో ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇదొక జాతీయస్థాయి వేడుక. ఎంతోమంది స్క్రిప్ట్ రైటర్స్ దీనికోసం వర్క్ చేస్తుంటారు. అన్నివిధాలా చెక్ చేసుకున్న తర్వాతే మాకు స్క్రిప్టులు ఇచ్చారు. అదీకాక ఇప్పుడు ఏదైతే మీరు చూస్తున్నారో అవన్నీ కట్ చేసిన క్లిప్స్ మాత్రమే. ఫుల్ వీడియో చూసి ఉంటే ఎవరికీ ప్రతికూల ఉద్దేశం రాదు. రానా నాపై జోకులు వేశారని అందరికీ అర్థమైంది. అందరూ వాటిని జోక్‌గానే చూశారు. చిన్నప్పటి నుంచి నేను ఇండస్ట్రీలో ఉన్నా. అందరి హీరోలతో పనిచేస్తూ పెరిగా. వారితో నాకు మంచి అనుబంధం ఉంది. ఇతరులను తక్కువ చేసి మాట్లాడాలనే ఉద్దేశం నాకు లేదు. ఆ ఆలోచన కూడా రాదు. మా వ్యాఖ్యలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం వల్లే ఇది జరిగింది" అని తేజ క్లారిటీ ఇచ్చారు.ఈ విషయంపై రానా దగ్గుబాటి కూడా స్పందించారు. 'ది రానా దగ్గుబాటి షో' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈవిషయంపై మాట్లాడారు. "నాని నాకొక సలహా ఇచ్చారు. నెక్ట్స్ టైమ్ నుంచి నువ్వు జోక్స్ వేసినప్పుడు.. అది జోక్ అని తెలిసినట్లు వెయ్. లేకపోతే తెలియడం లేదు. ఇది జోక్.. అందరూ నవ్వండి అని నెక్ట్స్ టైమ్ నుంచి ఒక సబ్ టైటిల్ వేద్దామనుకుంటున్నా" అని అన్నారు.సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా సెప్టెంబర్‌లో ఘనంగా జరిగింది. భారతీయ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు ఈ వేడుకలో సందడి చేశారు. తెలుగు సినీ రంగానికి సంబంధించిన అవార్డుల ప్రదానోత్సవానికి రానా - తేజ హోస్ట్‌గా వ్యవహరించారు. అగ్ర తారలు, గతంలో విడుదలైన పలు భారీ చిత్రాలను ఉద్దేశించి సరదాగా కామెంట్స్ చేశారు. అవి నెట్టింట వైరల్‌గా మారాయి.